క్లుప్తంగా

విద్యుత్ భద్రతా వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విద్యుత్ సిబ్బంది

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఈనెల 7వరకు నిర్వహిస్తున్న విద్యుత్ భద్రతా వారోత్సవాల వాల్‌పోస్టర్లను సోమవారం విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎస్ఈ రమేష్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మే 1వ తేదీ నుంచి 7 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బంది, వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలు– వాటి నివారణపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.

అప్రమత్తంగా ఉండాలి



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

కొత్తగూడెంటౌన్: విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం (డివిజనల్ ఇంజనీర్) ఎలక్ట్రికల్ డీఈ టి.శేషాద్రి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారులతో వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞను చేయించారు. ఎలాంటి ఎలక్ట్రికల్ ప్రమాధాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ఏడీఈ పి.ప్రభాకర్‌రావు, ఏఈలు నరేష్, నర్సింహారావులతో పాటు విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓలు

కొత్తగూడెంరూరల్/ఇల్లెందురూరల్/చుంచుపల్లి/పాల్వంచరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం ఎంపీడీఓగా రమేష్, ఇల్లెందు ఎంపీడీఓగా బాలరాజు, చుంచుపల్లి ఎంపీడీఓగా ఎం.మంగమ్మ, పాల్వంచ ఎంపీడీఓగా బి.అప్పారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయా కార్యాలయాల్లో వారికి సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

పాల్వంచరూరల్: మండలంలోని కేటీపీఎస్ యాష్‌పాండ్ ప్రభావిత గ్రామాలైన పాండురంగాపురం, సూరారం, పుల్లాయిగూడెం, పునుకుల గ్రామాలకు బుడిద కాలుష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్యాన్ని అరికట్టాలని, సీఎస్ఆర్ పాలసీ కింద నిధులు మంజూరు చేయాలని సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పాండురంగాపురం నుంచి తుమ్మ చెరువు రహదారి, తవిశలగూడెం నుంచి ఎర్రగడ్డ తొర్రె వరకు, పాల్వంచ అల్లూరు సెంటర్ నుంచి కేటీపీఎస్ 5వ దశ గేటు వరకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి



హాకీ శిక్షణను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రాందాస్

కొత్తగూడెంటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేసవిలో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేసిందని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సెయింట్ జోసఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం రుద్రంపూర్‌లోని సెయింట్ జోసఫ్ హైస్కూల్‌లో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా హాకీ శిక్షణ తరగతులను ప్రిన్సిపాల్ రాజశేఖర్, సర్పంచ్ రాందాస్ ప్రారంభించారు. సర్పంచ్ గుమ్మడి సాగర్, రాజేంద్రప్రసాద్, కోచ్‌లు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త కష్టపడాలి

కొత్తగూడెంటౌన్: తెలుగుదేశం పార్టీ ప్రతీ కార్యకర్త పార్టీ ఉన్నతి కోసం పని చేయాలని కొత్తగూడెం టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కనుకుంట్ల కుమార్ అన్నారు. బూడిదగడ్డ బస్తీలో టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి గడప గడపకు తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వాసరం రామకృష్ణదొర, వడ్లమూడి పూర్ణ, కళ్యాణం లక్ష్మీపతి, కొండస్వామి పాల్గొన్నారు.

కార్మిక హక్కులను రక్షించుకుందాం..



ఇల్లెందు: జెండా ఆవిష్కరిస్తున్న ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో కార్మిక సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జెండా ఎగురవేసి, వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. చికాగో అమరవీరులకు నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. వక్తలు మాట్లాడుతూ... 137 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో పనిగంటల తగ్గింపు, స్వేచ్ఛ సమానత్వం కోసం దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా కార్మికవర్గం వీరోచిత పోరాటాల ఫలితమే మే డే అన్నారు. శ్రమశక్తి లేనిదే దేశాభివృద్ధి లేదని, శ్రమను గుర్తించాలని, గౌరవించాలని, శ్రమకు తగిన గౌరవం కోసమే ఈ వేడుకలన్నారు. నాటి అమరుల త్యాగాల ఫలితంగా నేడు కార్మికులకు హక్కులు దక్కాయన్నారు. కానీ ప్రస్తుతం పెట్టుబడిదారి వర్గాల కోసం ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరించి వేస్తున్నాయని, వాటిని ప్రతిఘటించాలని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



పాల్వంచ: జెండా ఆవిష్కరణలో మాట్లాడుతున్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు





చుంచుపల్లి: ఆర్టీసీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో, ఇల్లెందు: జెండా ఆవిష్కరిస్తున్న గుమ్మడి నర్సయ్య





సింగరేణి(కొత్తగూడెం): జెండా ఆవిష్కరిస్తున్న కూనంనేని సాంబశివరావు, జీకేఓసీలో..



ఇఫ్టూ ఆధ్వర్యంలో.. మాట్లాడుతున్న సంజీవ్





కొత్తగూడెంఅర్బన్: బీఎస్పీ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం, సుజాతనగర్: సీపీఐ ఆధ్వర్యంలో...



ఇల్లెందురూరల్: పోలారంలో.. ఇఫ్టూ నాయకులు





కొమరారంలో ఎర్రజెండాకు అభివాదం చేస్తున్న ఎన్డీ నాయకులు, ముత్తారపుకట్ట గ్రామంలో..





టేకులపల్లి: కేజీసీలో ఐఎఫ్‌టీయూ(ఎన్డీ) ఆధ్వర్యంలో.., ఐఎఫ్‌టీయూ(పీపీ) ఆధ్వర్యంలో..



మొక్కంపాడులో రైతాంగ సమితి ఆధ్వర్యంలో..



ఇల్లెందు: సీపీఎం ఆధ్వర్యంలో..



సీపీఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు





జూలూరుపాడు: వీరభద్రాపురంలో ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో..., న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..







పాల్వంచ: జెండాను ఆవిష్కరిస్తున్న ముత్యాల విశ్వనాథం, మాట్లాడుతున్న వజీర్, జెండా ఆవిష్కరణలో నినాదాలు చేస్తున్న దిశ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



టేకులపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు/ఇల్లెందురూరల్/టేకులపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు ఇల్లెందులో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెకు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దిండిగల రాజేందర్, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సయ్యద్ జానీపాషా, కొక్కు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చల్లసముద్రం గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే హరిప్రియ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌లు అలెం కౌసల్య, నూనావత్ తిరుపతి, మాడె సునిత, ఎంపీటీసీ పూనెం లింగమ్మ, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. టేకులపల్లిలో రామాలయం సెంటర్ నుంచి భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యేను టేకులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తీసుకొచ్చారు. బీఆర్ఎస్ టేకులపల్లి మండల కమిటీ, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో భారీ కేక్‌ను ఎమ్మెల్యే హరిప్రియ కట్ చేశారు. బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు, బర్మావత్ శివకృష్ణ, చీమల సత్యనారాయణ, జాటోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



మాట్లాడుతున్న సత్యనారాయణ

పాల్వంచరూరల్: లక్ష్మీదేవిపల్లిలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం 21 అడుగుల పంచముఖ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఉదయం 7:18 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు సత్యనారాయణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయంలో 2వ తేదీన లఘు గణపతి పూజ, మండపారాధన, అగ్నిహోత్రం, స్వామివారికి అధివాస కార్యక్రమం, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, 3వ తేదీన పూజా యంత్రాలకు అభిషేకం, జప తర్పణలు, రత్న వ్యాసం, గర్తన్యాసం, ధాతు న్యాసం, స్వామివారికి పంచామృతాభిషేకం, మంగళ నిరాజనముల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి బొల్లోజు బ్రహ్మం, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, శ్రీపాద సత్యనారాయణ, దామోదరాచారి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సందడి



పాల్వంచ: ఉపాధ్యాయులతో 1993-94 బ్యాచ్ పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు



ఇల్లెందు: అధ్యాపకుడు లక్ష్మణరావును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పాల్వంచ: పట్టణంలోని బొల్లేరుగూడెం హైస్కూల్‌లో సోమవారం 1993–94 పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందడిగా జరిగింది. 29 సంవత్సరాల తర్వాత నాటి విద్యార్థులు, గురువులు కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ.. అందరినీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, జీవితంలో క్రమశిక్షణకు మారుపేరుగా నిలవడం గర్వకారణం అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు రామయ్య, నాగేశ్వరరావు, గుణసుందరి, ఫ్రాన్సిస్, సాంబశివరావు, పూర్వ విద్యార్థులు జి.వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాస్, శేఖర్, నరేశ్, ఎల్.హరీశ్, అబ్దుల్ కలాం, సురేశ్, విజయలక్ష్మి, నాగమణి, రమ, షకీలా పాల్గొన్నారు.

ఇల్లెందు: ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980–81 బ్యాచ్ ఇంటర్ బైపీసీ విద్యార్థులు సోమవారం కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాటి మధుర స్మృతులతో సందడిగా గడిపారు. నాటి వృక్షశాస్త్రం అధ్యాపకులు జి.లక్ష్మణరావును సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శనిగారపు కనక రాజేశ్వరరావు, వళ్లేం విష్ణువర్ధన్ రెడ్డి, జడల పద్మావతి, కె.శ్యామకృష్ణ, తల్లాడ స్వర్ణలత, ఎలకపల్లి కాశయ్య, లింగమూర్తి, శ్రీనివాసరావు, భాస్కర్‌రావు, సుబ్బారావు, ప్రేమ్ సాగర్, వెంకటరమణ, నాగేశ్వరరావు, శమంకత మణి, మంజుల, జగదేశ్వరీ, విమల, సూరమ్మ, నాగేందర్, ఆనందకుమార్, నాగశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు దివ్యాంగులకు బస్ పాస్ మేళా

పాల్వంచ: ఆర్టీసీ కొత్తగూడెం డిపో ఆధ్వర్యంలో పాల్వంచ బస్టాండ్‌లో మంగళ, బుధ వారాల్లో దివ్యాంగులకు బస్ పాస్ మేళా నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ సదరం సర్టిఫికెట్, జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్, కలర్ పాస్ ఫొటో, ఫీజు రూ.50తో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శారీరక వికలాంగులకు వైకల్యం 41శాతం మించి ఉండాలని, అంధులు, చెవిటి, మూగ 100 శాతం, మానసిక వైకల్యం ఐక్యూ 69శాతం కంటే తక్కువ ఉండాలన్నారు. సిటీ బస్‌లలో ఉచిత ప్రయాణం, పల్లె వెలుగు నుంచి డీలక్స్ బస్ వరకు తెలంగాణ అంతటా 50శాతం రాయితీ, ఎస్కార్ట్ ఉన్నచో 50శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, వివరాలకు సెల్ నంబర్ 9010374644లో సంప్రదించాలని కోరారు.

ఐక్యత పెంపునకు కృషి

పాల్వంచ: తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవుల మధ్య ఐక్యత, సమాజ భద్రత, శ్రేయస్సును పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆల్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు ఎం.జాన్ విల్సన్ అన్నారు. సోమవారం స్థానిక మెర్సీ ప్రార్థనా మందిరంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. క్రైస్తవ కమ్యూనిటీలో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తిని క్రిస్టియన్ ఎంఎల్సీగా నామినేట్ చేయాలని, టీయూసీపీఏ ఆధ్వర్యంలో లక్ష మంది క్రైస్తవులతో ఐక్య మహాసభను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి ఇవ్వాలని కోరారు. సురేష్ సుందర్ కుమార్, పాషన్ కుమార్, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి మొక్కు చెల్లింపు

పాల్వంచరూరల్: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తుల సౌకర్యార్థ సోమవారం దాత ఉచితంగా బోరు వేయించారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన అయ్యప్ప బోర్‌వెల్స్ ఆవుల రామానుజరెడ్డి, శ్రీదేవి దంపతులు అమ్మవారికి మొక్కుబడి కింద ఉచితంగా దేవస్థానం ఎదురుగా బోరు బావిని డ్రిల్లింగ్ చేయించారని ఈఓ ఎన్.రజనీ కుమారి తెలిపారు.

రైళ్లను పునరుద్ధరించాలి

కొత్తగూడెంఅర్బన్: కరోనా కంటే ముందు భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ నుంచి నడిచిన రైళ్లను పునరుద్ధరించాలని కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం స్టేషన్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కమిటీ అధ్యక్షులు కొదమ సింహ పాండురంగచార్యులు మాట్లాడుతూ.. కోవిడ్ కంటే ముందు భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ నుంచి హైదరాబాద్, విజయవాడ వెళ్లటానికి ఉన్న రైళ్లను పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, సుబ్బారెడ్డి, జయరాజ్, సుమన్, పవన్, కళ్యాణ్, చైతన్య, సతీష్, కల్లూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న ఏఎస్పీ సాయిమనోహర్



పాల్గొన్న విద్యార్థులు

కొత్తగూడెంఅర్బన్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకెళితే విజయాలు వరిస్తాయని అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ టి.సాయిమనోహర్ అన్నారు. సోమవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ప్రియదర్శినీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత సాయిమనోహర్, కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాయి మనోహర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఆలోచనలను ఆచరణలో పెట్టి భవిష్యత్‌లో ఉన్న శిఖరాలు చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అనంతరం యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నయీంపాషా, వైస్ ప్రిన్సిపాల్ వివేక్, పీడీ కాశిమల్ల రమేష్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇతర శాఖలకు గ్రామపంచాయతీ బాధ్యతలు



బాలాజీనగర్‌లో సర్పంచ్‌తో కలిసి డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ కార్యదర్శి నర్సింహారావు

ఇల్లెందురూరల్: విధులు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని 354 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పది రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన బాట పట్టారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీలలో పాలన కుంటుపడకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు చర్యలు వేగవంతం చేశారు. జిల్లాలోని 354 మంది కార్యదర్శుల స్థానంలో వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అధికారులు, సిబ్బందికి మౌఖిక ఆదేశాలతో అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరంతా సోమవారం విధులకు హాజరై గ్రామపంచాయతీలలో పరిపాలన ప్రారంభించారు. ఇదిలా ఉండగా సుదీర్ఘకాలంగా గ్రామపంచాయతీలలో కారోబార్లుగా విధుల్లో కొనసాగిన వర్కర్లను స్వరాష్ట్రంలో ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ల హోదాలో పని చేయిస్తోంది. అయితే గతంలో రెండు దశాబ్దాలకు మించి అనుభవం ఉన్న కారోబార్లకు గ్రామపంచాయతీ కార్యదర్శి హోదా కల్పిస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ అవకాశం ఎప్పటికైనా తమను వరిస్తుందనే ఆశతో వర్కర్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే వారి ఆకాంక్ష చట్టబద్ధం కాకున్నా అనివార్యంగా ఆ హోదాలో పనిచేసే అరుదైన అవకాశం దక్కింది. మండలంలోని ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్లకు ఇన్‌చార్జ్ కార్యదర్శులుగా విధుల్లో కొనసాగే అవకాశం చిక్కింది. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల స్థానంలో ఇతర శాఖలకు చెందిన అధికారులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీఓ చిరంజీవి తెలిపారు.



అటెన్షన్ ప్లీజ్

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

టేకులపల్లి పంచాయతీ డబుల్‌బెడ్ రూం కాలనీ వద్ద పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రతిరోజూ కాలనీలో నుంచి పలువురు చెత్త వేస్తున్నారు. ఆ చెత్తను తొలగించేవారు లేరు. చనిపోయిన జంతువుల కళేబరాలను కూడా అందులోనే వేస్తున్నారు. రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. పాదచారులు, స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– టేకులపల్లి



ప్రశ్నించాల్సిన అధికారి : ఎల్.కిరణ్‌కుమార్, కార్యదర్శి, టేకులపల్లి
సెల్ నెంబర్: 80080 18031